క్లుప్తంగా

జీరో బడ్జెట్ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: నియోజకవర్గంలోని రైతులకు జీరో బడ్జెట్ వ్యవసాయంపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి కోరారు. ఆయన శుక్రవారం సీఎల్ఆర్సీ కార్యాలయంలో జడ్బీఎన్ఎఫ్ (జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్)పై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఎంతమంది రైతులు ఏఏ పంటలు సాగు చేస్తున్నారు, ఎన్ని నిధులు వచ్చాయి తదితర అంశాలపై సమీక్ష చేశారు. నియోజకవర్గంలో 132 గ్రామాల్లో ఈవ్యవసాయ విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు స్థానిక జడ్బీఎన్ఎఫ్ అధికారి రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో కలిగే లాభాలను రైతులకు వివరించాలని కోరారు. ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. ఏఓలు వీరనరేష్, తిమ్మప్ప,జడ్బీఎన్ఎఫ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

పెనుకొండ: డీఆర్డీఏ, సీడాప్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్, లైఫ్ స్కిల్ రీజినల్ ల్యాంగ్వేజెస్, ఎంఎస్ ఆఫీస్‌లో శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని డీఆర్డీఏ, సీడాప్ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 26 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. వివరాలకు సెల్: 7989479371లో సంప్రదించాలన్నారు.

పోస్టర్ల విడుదల



అగ్ని ప్రమాదాలపై పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో అవగాహన పోస్టర్లు, కరపత్రాలను శుక్రవారం ప్రభుత్వాస్పత్రి ఆర్థో డాక్టర్ వెంకటరమణ విడుదల చేశారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి, కరపత్రాలను అందజేశారు. అగ్ని ప్రమాదాలు జరిగితే 101కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

జేడీఎస్‌లోకి చన్నమల్లయ్య

పావగడ: స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత చన్నమల్లయ్య మాజీ సీఎం కుమారస్వామి సమక్షంలో శుక్రవారం బెంగుళూరులో జేడీఎస్‌లోకి చేరాడు. ఇతనితో పాటు శాంతి మెడికల్స్ దేవరాజు, నంజుండస్వామి, అనిల్ కుమార్ యాదవ్, మానం శ్రీకాంత్, పరిటాల భార్గవ్, మాది నేని రవి, మనగోలు రమేశ్, బత్తినేని వేణు, నరసింహప్ప, లక్ష్మినారాయణ,మధు తదితరులు జేడీఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, జేడీఎస్ అభ్యర్థి తిమ్మరాయప్ప, నాయకులు తిమ్మారెడ్డి, ఆర్సీఅంజినప్ప, మను, నాగేంద్ర పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి మానం వెంకటస్వామి

పావగడ: స్థానిక జేడీఎస్ సీనియర్ నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ మానం వెంకటస్వామి ఎట్టకేలకు కాంగ్రెస్‌లో చేరాడు. పట్టణంలోని తన స్వగృహంలో శుక్రవారం ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అదే విధంగా అతని అనుచరుడు స్థానిక గుట్టహళ్లి అంజినప్ప, అతడి భార్య మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మిదేవి సైతం కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి హెచ్‌వీ వెంకటేశ్ వారికి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ హుసేన్‌పీరా

పెనుకొండ: పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్లో డీఎస్పీ హుస్సేన్‌పీరా చలివేంద్రం శుక్రవారం ప్రారంభించారు. పట్టణానికి చెందిన అబ్దుల్ కలాం అభివృద్ధి పరిరక్షణ కమిటీ నేతృత్వంలో స్థానిక అంబేడ్కర్ సర్కిల్లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. సీఐ కరుణ్‌కుమార్, ఎస్ఐ రమేష్‌బాబు, నిర్వాహకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సమీవుల్లా, రవూఫ్, నంజుండ, జాఫర్, పాన్‌షాప్ భాష, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు పాల్గొన్నారు.

చీకిరేవులపల్లిలో జలజీవన్ పనులు

అమడగూరు: మండలంలోని చీకిరేవులపల్లి పంచాయతీ బలకవారిపల్లిలో జేజేఎం (జలజీవన్ మిషన్) పనులను ప్రారంభించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అనిల్ శుక్రవారం పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటింటికీ నీటిని అందించడం జరుగుతుందన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యం



పెనుకొండ: క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



మడకశిర: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురం: అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

- ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకరనారాయణ , తిప్పేస్వామి, ఎమ్మెల్సీ మహమ్మద్ఇక్బాల్

పెనుకొండ/పెనుకొండ రూరల్/పరిగి: అంబేడ్కర్ ఆశయసాధనే ప్రభుత్వ లక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారన్నారు. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి మరింత కృషి చేస్తుందన్నారు. అనంతరం ఆయన పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల, టౌన్ కన్వీనర్లు నాగలూరుబాబు, బోయనరసింహ, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్‌లు సునీల్, నందిని, జయశంకరరెడ్డి, కౌన్సిలర్లు తయూబ్, సద్దాం, రఘునాథరెడ్డి, రామాంజనేయులు, భాస్కర్‌నాయక్, శేషాద్రి, నేమతుల్లా, వెంకటరామిరెడ్డి, ముఖ్యనాయకులు రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రిటైర్డ్ ఎంపీడీఓ నారాయణస్వామి, ఫరీద్, బోయ బాబు, గణేష్, ఖాజాపీర్, మారుతి, శ్రీరాములు, తిరుపాల్‌నాయక్, మూర్తి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెనుకొండ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సబ్‌కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. మునిమడుగులో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. విగ్రహదాతలు మల్లికార్జున, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, సర్పంచు అశ్వర్థనారాయణ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. పరిగి మండలంలోని అన్ని సచివాయాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, తహసీల్దారు సౌజన్యలక్ష్మి, ఎస్ఐ నరేంద్ర, దళిత సంఘాలు, బీఎస్పీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎంపీడీఓ సరస్వతి, ఎస్ఐ నరేంద్ర, ఆఫీసర్ డాక్టర్ స్వరూపరెడ్డి పాల్గొన్నారు.

రొద్దం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంపీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయంలో అనంతచారి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ అంబేడ్కర్ జయంతి జరుపుకున్నారు. తురకలాపట్నంలో అన్నదానం చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సర్పంచ్ రూప, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతీరెడ్డి, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కోగిర గంగాధర్, డీలర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. వేమన రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సర్పంచ్ గంగాదేవి, వైస్ సర్పంచ్ వేణు, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, మేమన రెడ్డి సంఘం నాయకులు ఎల్లారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

గోరంట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రమీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిపారు. స్థానిక బస్టాండ్ సర్కిల్‌లో ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ ఉద్యోగ సంఘాలు దళిత నాయకుల ఆధ్వర్యంలో జరిపారు. 20 గ్రామ పంచాయతీల్లో సర్పంచుల ఆధ్వర్యంలో జరిపారు.

మడకశిర: అంబేడ్కర్ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాలను సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, కౌన్సిలర్ నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు జయరాజ్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా పట్టణంలోని ఎస్సీ కాలనీలో జరిగిన వేడుకల్లో డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు హనుమంతు, నాయకులు జయరాజ్, నాగేంద్ర, మంజునాథ్, టీఅంజినప్ప, కెంపన్న, ఎస్ అంజినప్ప, గంగాధరప్ప తదితరులు ఎమ్మెల్యేను సన్మానించారు. అలాగే యూటీఎఫ్ నాయకులు భూతన్న, మహలింగప్ప, ఎస్టీయూ అధ్యక్షుడు ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న కూడా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.మడకశిర బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు వైసీ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.

అమరాపురం: అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఉదుగూరులో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఎస్ఐ.వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సింగిల్ విండో అధ్యక్షుడు చిక్కన్న, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ చిక్కన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు త్రిలోక్‌నాథ్, జేకే.మూర్తి,సిద్దప్ప, రాజప్ప, నారాయణ, తిప్పయ్య, ప్రసాద్, మోహన్, సురేష్‌రాజ్, శివకుమార్ పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని గ్రామ సచివాలయాల్లో శుక్రవారం సర్పంచులు, కార్యదర్శులు ఉద్యోగులు, వలంటీర్లు, వైద్య, అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మడకశిర(అగళి): అగళి మండలంలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అగళి పట్టణంలో వివిధ ప్రజా సంఘాలు,పార్టీల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.వైఎస్సార్‌సీపీ నాయకులు కామరాజు, హనుమంత రాయప్ప, బీజేపీ సీనియర్ నాయకుడు ఈరచిక్కప్ప తదితరులు అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా అంబేడ్కర్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

రొళ్ల: మండల కేంద్రంతో పాటు 11 సచివాలయాల్లో శుక్రవారం సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రత్నగిరి రోడ్డులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ అనంతరాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు, డీటీ భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పావగడ: అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవాలని తహసీల్దార్ సుజాత అభిలషించారు. స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాలర్పించారు. జేడీఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్, కేఆర్పీపీ అభ్యర్థి నాగేంద్ర, బీజేపీ అభ్యర్థి కృష్ణానాయక్, ఆప్ అభ్యర్థి రామాంజినప్ప, కేఆర్పీ అభ్యర్థి గోవిందప్ప తదితరులు టోల్ గేట్ లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

గుడిబండ: ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.



చౌళూరులో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు మధుమతి



హిందూపురం: జ్యోతులతో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

పేదల ఆశాజ్యోతి అంబేడ్కర్

హిందూపురం సాక్షి బృందం: భారత రాజ్యాంగ రూపకర్త, పేద బడుగు బలహీన వర్గాల పీడిత ప్రజల అభ్యున్నతి, సంక్షేమానికి అలుపెరగకుండా కృషిచేసిన మహనీయుడు అంబేడ్కర్ చిరస్మరణీయులని ఎమ్మెల్సీ మహమ్మద్ఇక్బాల్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్‌సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన జై భీం వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ హాజరైన ఎమ్మెల్సీకి ఐక్యవేదిక నాయకులు మలుగూరు శివ, శ్రీరాములు, మూర్తిలు జైభీం కడువాలు వేసి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, వైస్‌చైర్మన్ జబీవుల్లా, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు లోకేష్, దళిత ఐక్యవేదిక నాయకులు శివ, శ్రీరాములు, నాగేంద్రమ్మ, కవితల, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహిళలు జ్యోతులు మోసుకుంటూ ప్రధాన రహదారిలోని అంబేడ్కర్ విగ్రహానికి సమర్పించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు ఉదయ్‌కుమార్, మింటుమనోజ్, సతీష్‌కుమార్, రామ్మూర్తి, మోద శివ, రామకృష్ణ, శీన, అంజనప్ప, మోహన్ బాబు,రమణ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

- హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, అధికారులు, సిబ్బంది, మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే స్థానిక హెడ్ పోస్టాఫీసులో సూపరింటెండెంట్ బాలసత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిట్ కళాశాల, ఎస్‌డీజీఎస్ కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. మండలంలోని చౌళూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.
- చిలమత్తూరు మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల కేంద్రంలోని గ్రంథాలయం, ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరలు పాల్గొన్నారు.
- లేపాక్షి మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, బడుగు బలహీన వర్గాల కాలనీల్లో అంబేడ్కతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. నికి పూలమాలలు వేసి నివాళులు అరిృంచారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, మండల కన్వీనర్ నారాయణస్వామి, కోఆప్షన్ సభ్యుడు బషీర్, సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు తిప్పన్న, ప్రసాద్, శ్రీనివాసులు, మోహన్, నిస్సార్, అంజినప్ప, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.



చిన్నారి పెద్ద మనసు

గుడిబండ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న సాయికృష్ణ కుమారుడు ఎలీషా సుహర్ష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి శుక్రవారం ఆర్డీటీ సంస్థకు అనాథ పిల్లల సేవార్థం తాను దాచుకున్న రూ.1075 డబ్బును ఆర్డీటీ ఏటీఎల్ సావిత్రికి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె చిన్నారిని అభినందించారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

మడకశిరరూరల్: గోవిందాపురం సచివాలయం పరిధిలోని దిన్నెమీదపాళ్యం, గొల్లహట్టి గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత, ఎంపీటీసీ తాళికేరమ్మ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరవుతారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు. నాయకులు, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

గోరంట్ల: మండలంలోని మల్లాపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొల్ల లక్ష్మీనరసప్ప, ఎంపీడీఓ రఘునాథ గుప్త తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ హాజరవుతారన్నారు. కార్యక్రమం ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

ముత్యాలమ్మ జాతరకు విరాళం



శ్రీకంఠపురం నాయకులకు విరాళం అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం టౌన్: స్థానిక శ్రీకంఠపురం గ్రామ దేవత ముత్యాలమ్మ జాతరకు ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ రూ.50వేల విరాళం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిసి శ్రీకంఠపురం నాయకులకు విరాళం మొత్తాన్ని ఎమ్మెల్సీ అందించారు. అమ్మవారి జాతర ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. కాగా ఈ నెల 18న ముత్యాలమ్మ జాతర జరగనుంది. కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ గిరీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

హిందూపురం టౌన్: అనాథ మృతదేహానికి విజన్ ఇన్‌కో ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణంలోని కొట్నూరు రైల్వే గేటు సమీపంలో గురువారం రైల్వే పోలీసులు రైలు కింద పడి మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు విషయాన్ని మెడికల్ సూపరింటెండెంట్ రోహిల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన విజన్ ఇన్‌కో ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడంతో.. వారు వచ్చి మోతుకుపల్లిలోని శ్మశాన వాటికలో అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దిలీప్‌కుమార్, తేజ, విజయ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజా సంక్షేమం



రొద్దం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



హిందూపురం: 21వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయసేకరణ చేస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్

హిందూపురం/లేపాక్షి/మడకశిర రూరల్/రొద్దం/రొళ్ల/అమరాపురం/పరిగి : అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు ముక్తకంఠంతో ఆకాంక్షిస్తున్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజతోపాటు 4, 14, 20, 21, 38 వార్డుల్లో కౌన్సిలర్లతోపాటు గృహసారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాలరెడ్డి, కౌన్సిలర్లు మారుతిరెడ్డి, పరుశురాముడు, వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చందు, సువర్ణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే హిందూపురం మండలంలోని చౌళూరు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కొనసాగించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ నంజప్ప, ఎంపీటీసీ కృష్ణవేణి, రంగనాథ్, తిమ్మారెడ్డి, నిజాముద్దీన్, గోపాల్, నరేష్ పాల్గొన్నారు.

- లేపాక్షి మండలంలోని కోడిపల్లి, మానేపల్లి గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగన్– జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంను వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నిర్మలమ్మ, మంజునాథ్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజు, శంకరప్ప, శ్రీనివాసరెడ్డి, శంకరరెడ్డి, రాజారెడ్డి, ఆదిరాంరెడ్డి, అమరేంద్ర పాల్గొన్నారు.
- మడకశిర మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో గృహసారథులు, కన్వీనర్లు నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్ తెలిపారు. శుక్రవారం గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు నాయకులతో కలిసి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.
- రొద్దం మండల కేంద్రంలో ఎమ్మెల్యే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, ఎంపీపీ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ రూప, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, సచివాలయాల సమన్వయకర్త, కోఆప్షన్ షఫీవుల్లా, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- రొళ్ల మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, సర్పంచ్ కరియమ్మ, నాయకులు దొడ్డయ్య, సుబ్బన్న, రవికుమార్ పాల్గొన్నారు. అమరాపురం: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క తదితరులు పాల్గొన్నారు.
- పరిగి మండలంలో నిర్వహించిక కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

అమరాపురం: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డీ సుధాకర్ తెలిపారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ, ఆయా గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు, రోడ్ల మరమ్మతు తదితర వాటి పై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

16న ఎంజేపీ సెట్

హిందూపురం టౌన్: మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో 2023-24 సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు సెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్థానిక పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఓబుళరెడ్డి శుక్రవారం తెలిపారు. 16న ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు పట్టణంలోని ఇందిరానగర్‌లో ఉన్న బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

రొద్దం: మండల కేంద్రంలోని జామియా మసీదు వద్ద రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఎమ్మెల్యే శంకరనారాయణ శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. మసీదులో ముతవల్లి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే స్వయాన భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, సర్పంచ్ రూప, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజారెడ్డి పాల్గొన్నారు.

పరిగిలో నేడు..

పరిగి: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో శనివారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి తెలిపారు. మండల కేంద్రంలో పైడేటి సర్కిల్‌లో ఉన్న మదీనా మసీదులో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి: మండలంలోని గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈదులబళాపురం నుంచి గోళ్లాపురానికి 220 కేవీ కొత్తలైన్ లాగుతున్నందున శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. శిరివరం సబ్ స్టేషన్ పరిధిలోని శిరివరం ఫీడర్‌లో శిరివరం, మానేపల్లి గ్రామాలకు, తిరుమలదేవరపల్లి ఫీడర్‌లోని కోడిపల్లి, విబూతిపల్లి, నాగేపల్లి, తిరుమలదేవరపల్లి, ఎస్.కొత్తపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మృతుడికి నివాళి

మడకశిర(అగళి): అగళి మండలం కరిదాసనపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు బసవరాజు(22) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు బసవరాజు మృత దేహం వద్ద నివాళర్పించారు. మృతుడి తండ్రి మంజునాథ్‌ను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రప్ప, కామరాజు, రంగనాథప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.